ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ నియామకం



కాంగ్రెస్ కమిటీ నియామక పత్రాలను అందజేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

ఘట్‌కేసర్: కాంగ్రెస్ పార్టీ ఘట్‌కేసర్ మున్సిపల్ కమిటీని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ గురువారం వెల్లడించారు. అధ్యక్షుడిగా మామిడాల ముత్యాల యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీహెచ్ మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోరుబోతు నాగార్జున ముదిరాజ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కే వాజిద్, ప్రధాన కార్యదర్శిగా బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా పి.శశిధరన్, బీసీ సెల్ అధ్యక్షుడుగా వీరేందర్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మొతుకుపల్లి శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడిగా ఫరూఖ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కుతాడి సురేష్‌తో పాటు ఇతర సభ్యులను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాలను ఆయన అందజేశారు.

కేపటీ ఒలింపియాడ్‌లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, యాజమాన్యం

మేడ్చల్‌రూరల్: కేపటీ ఒలింపియాడ్ పరీక్షల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీచైతన్య కొంపల్లి–4 బ్రాంచ్ విద్యార్థులు సత్తాచాటారు. ఆలిండియా ఒలింపియాడ్ వారు నిర్వహించే నాలెడ్జ్ అటిట్యూడ్ టెస్ట్‌లో పాల్గొన్న 255 మంది పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముత్యాల వారిధి, కట్టా తనుష్ ఉత్తమ ప్రతిభతో రూ.2 వేల నగదు బహుమతి సాధించగా, 13 మంది రూ.వెయ్యి నగదు బహుమతి, 112 మంది బంగారు పతకాలు, 128 మంది మెరిట్ సర్టిఫికెట్స్ సొంతం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అహ్మద్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులను శ్రీచైతన్య గ్రూప్స్ డైరెక్టర్ సీమ, జోన్ ఏజీఎం రమణారావు, కో ఆర్డినేటర్లు సీతారామిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అహ్మద్, డీన్ చంద్రశేఖర్ అభినందించారు.

టెక్నో ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనివర్సిటీ రిజిస్ట్రార్, అధ్యాపకులు, విద్యార్థులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీలో దక్ష–3.0 టెక్నో ఫెస్ట్ పోస్టర్, వెబ్, మొబైల్ యాప్‌ను గురువారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ విజయకుమార్ ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో వచ్చేనెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్‌లో దేశంలోని 120 కళాశాలలు, వివిధ యూనివర్సిటీలకు చెందిన టెక్నికల్, నాన్ టెక్నికల్ విద్యార్థులు పాల్గొనన్నుట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ఈ డీన్ విష్ణుమూర్తి, దక్ష కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, కో కన్వీనర్లు రవీందర్‌రెడ్డి, స్వప్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్‌ను ఢీకొట్టిన బొలేరో



ధ్వంసమైన స్కూల్ బస్ అద్దాలు

శామీర్‌పేట్: స్కూల్ బస్‌ను బొలేరో వాహనం ఢీ కొట్టిన ఘటన గురువారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడ్ షెఫర్డ్ స్కూల్‌కు చెందిన బస్ గురువారం ఉదయం విద్యార్థులను తీసుకొని మూడుచింతలపల్లి నుంచి ఉద్దమర్రి గ్రామానికి వెళ్తోంది. అదే సమయంలో అతివేగంతో వచ్చిన బొలేరో వాహనం స్కూల్ బస్సును ఢీ కొట్టింది. ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా స్వల్పగాయాలతో విద్యార్థులు బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలి



డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్: మేడ్చల్ గిర్మాపూర్ రోడ్డులో పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి దక్షిణ మధ్య రైల్వే డీఆర్‌ఎంకు వినతి పత్రం సమర్పించారు. ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంకు వెళ్లి డీఆర్‌ఎంను కలిసి అసంపూర్తి బ్రిడ్జితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. త్వరలో పనులు మొదలుపెట్టి బ్రిడ్జిని పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, ఎల్లంపేట్ ఎంపీటీసీ కుమార్‌యాదవ్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నవీన్‌యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

పోచారం: గంజాయి విక్రయిస్తున్న నిందితులను ఘట్‌కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ మల్లయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడిపల్లి మండల పరిధిలోని బొల్లిగూడ, సూరజ్‌నగర్ కాలనీల్లో సోదాలు నిర్వహించగా ఒక ఇంట్లో 2 కిలోలు, ద్విచక్ర వాహనంలో కిలో ఎండు గంజాయి లభించింది. నిందితులు బొల్లిగూడెంకు చెందిన బంగారి సాయికుమార్(19), నాగారం మున్సిపాలిటీలోని ఎస్వీనగర్‌కు చెందిన కర్రి శివాజీ(23) అని తెలిసింది. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా ఒరిశా నుంచి గంజాయి తీసుకొచ్చి మేడిపల్లి మండల పరిధిలోని కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. వీరి నుంచి 3 కిలోల గంజాయి, యాక్టివా, రెండు ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించారు.



మూడు రంగుల పండగకు.. కలెక్టరేట్ ముస్తాబు

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గురువారం రాత్రి వరకు ఆవరణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పాట్లను అధికారులు దగ్గరుండి పర్యావేక్షించారు.



అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం



యద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఉద్దమర్రిలో పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర: యద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులంతా సమష్టిగా ముందుకెళ్లి దాతల సహకారంతో గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని నిర్మించుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. యాద్గార్‌పల్లి గ్రామంలో నగరానికి చెందిన దాత బైరెడ్డి కోట్టిరెడ్డి సుమారు రూ.25 లక్షలు వెచ్చించి కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రాజు, వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మల్లేష్, ఎంపీటీసీ సభ్యుడు జూపల్లి వెంకటేష్, మాజీ సర్పంచ్ అర్జున్, నేతలు ఆరేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకారం ఉంటుంది

శామీర్‌పేట్: నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందిస్తానని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్, దాతల సహకారంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ హారిక, పలువురు వార్డు సభ్యులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరంగవరంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

మేడ్చల్: మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరంగవరం, లింగాపూర్‌లలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, లింగాపూర్‌లో డ్వాక్రా భవనాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మేడ్చల్‌లోని అన్ని గ్రామాలను ప్రభుత్వ నిధులు, సొంత నిధులతో అభివృద్ధి చేశానని అన్నారు. కార్యక్రమాలలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు శైలజవిజయానందరెడ్డి, సర్పంచ్‌లు విజయానందరెడ్డి, లక్ష్మీసంజీవయ్య, వైస్‌ఎంపీపీ వెంకటేషం, నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్‌యాదవ్, సుదర్శన్, భాగ్యారెడ్డి, యూనుస్‌పాషా, సురేష్‌రెడ్డి, రందీప్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, ఎంపీడీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



రోగితో వైద్య బృందం

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స విజయవంతం చేసి ఓ మహిళ ప్రాణాలను నిలిపారు. సిద్దిపేట జిల్లా బండ మైలారం గ్రామానికి చెందిన వృద్ధురాలు సాలెమ్మ(70) శ్వాసకోశ ఇబ్బందులతో నగరంలోని ఆస్పత్రికి వెళ్లగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఎడమవైపు ఉండాల్సిన గుండె కుడి వైపు భాగంలో ఉండటంతో పాటు పొట్టలో కిందిభాగంలో ఉండాల్సిన పేగులు పైభాగానికి ఛాతి వరకు వచ్చాయని దీంతో ప్రాణాపాయం ఉందని వైద్యులు నిర్ధారించారు. శస్త్ర చికిత్స ఖర్చు, రిస్క్‌తో కూడుకున్నది కావడం, ప్రాణాపాయం ఉంటుందని తెలపగా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో సీఎంఆర్ ఆస్పత్రిలో సంప్రదించడంతో జనరల్ సర్జన్ అరుణ్‌కుమార్ బృందం, అనస్తీషియా బృందం ఆస్పత్రి చైర్మన్ గోపాల్‌రెడ్డి సహకారంతో ఉచితంగా శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా రోగి కుటుంబీకులు ఉచితంగా ఆపరేషన్ చేసిన ఆస్పత్రి వైద్యులు, యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

వాసవీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్ వద్ద అభయాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీవాసవీ అన్నపూర్ణ సేవా సమితి సమక్షంలో సమితి అధ్యక్షులు నంగునూరి అశోక్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని, కార్పొరేషన్ పరిధిలో మరిన్ని సేవలు అందజేస్తామన్నారు. మల్లేశం, రవి, రమేష్, బాల మహేష్, వీరేశం, శ్రీధర్, పార్థసారథి, కృష్ణ, మురళి, గౌరిశంకర్, సతీష్, రాజేందర్, కిరణ్, గణేష్, నాగరాజు, రమేష్, సంతోష్, వెంకటేష్ పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



మేడ్చల్‌లో ప్రతిజ్ఞ చేస్తూ..



పోచారంలో ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ వేమనరెడ్డి



నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద..

మేడ్చల్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అధికారులు ఓటు విలువను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. మేడ్చల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై వివేకానంద విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి, కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, ఆర్‌ఓ రాంచందర్, ఏఈ జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

పోచారంలో జాతీయ ఓటరు దినోత్సవం

పోచారం: మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కమిషనర్ వేమనరెడ్డి, చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లతో పాటు మున్సిపల్ సిబ్బంది ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఓటరు స్వచ్ఛందంగా ఓటు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఏఈ నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి

కీసర: ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞలో ఆయన పాల్గొన్నారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు గూడురు అంజనేయులుగౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

మేడ్చల్‌రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకుని ఓటు కలిగి ఉండాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఓటరు దినోత్సవం నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, ప్రజలతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, జైపాల్‌రెడ్డి, బాలరాజు, హేమంత్‌రెడ్డి,



గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద..

మున్సిపల్ సిబ్బంది, బీఎల్‌ఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ర్యాలీలు..

జాతీయ ఓటరు దినోత్సవరం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ అధికారులు, బీఎల్‌ఓలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఓటుపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ గురువారం నిర్వహించారు. కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, బండారి ఆంజనేయులు గౌడ్, అనురాధ, జీపీహెచ్ఎస్ హెచ్‌ఎం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపులో కార్పొరేటర్లు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రయోగించబోయే అవిశ్వాస తీర్మానం ఆపాలని మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ఓ మంత్రిని కోరినట్లు తెలిసింది. అయితే ఈ సమాచారం సీఎంకు చేరడంతో ఆయన కార్యాలయం నుంచి మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేసిన అమర్‌సింగ్‌కు సమాచారం చేరవేసి అవిశ్వాస తీర్మానానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని పురమాయించినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు సొంత పార్టీ కార్పొరేటర్లే సంసిద్ధమైనట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. కొద్ది రోజులుగా కొనసాగుతున్న నాటకీయ పరిణామాలు తుది అంకానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇదిలా ఉండగా మెజార్టీ కార్పొరేటర్ల సంతకాలను సేకరించిన ఓ బడా నాయకుడు వారిని గురువారం మధ్యాహ్నం రహస్య ప్రదేశానికి తరలించిట్లు సమాచారం. ఈ క్యాంపులో 21మంది కార్పొరేటర్లు ఉన్నట్లు తెలిసింది.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



బ్రౌచర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

మేడ్చల్‌రూరల్: వికసిత భారత్ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో దక్కన్ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం వికసిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాకేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాములుతో కలిసి చిరు వ్యాపారి సత్యనారాయణకు రూ.50 వేల రుణ మంజూరు పత్రాన్ని అందజేశారు. బ్రౌచర్లు, కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేశ్, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, నాయకులు కిషన్, నవీన్, కృష్ణ, అభిలాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

100 శాతం ఇంటిపన్ను వసూలు చేయాలి



సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీలో నూటికి నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను వసూలు నిమిత్తం వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లోని ప్రజలంతా ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇంటి పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్స్ పన్నులను కూడా 100 శాతం వసూలు చేయాలని కోరారు. కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలి



ఘట్‌కేసర్: దళితుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతుల్లో మార్పు తీసుకురావడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. అవుషాపూర్ గ్రామంలో సర్పంచ్ ఏనుగు కావేరీ మశ్చేందర్‌రెడ్డి, వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దళిత కళాకారులకు డప్పులు, టీ షర్టులను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, నాయకులు మచ్చేందర్‌రెడ్డి, సాయిలు, కాసుల వెంకటేష్ గౌడ్, గడిల వెంకటేష్ గౌడ్, మహేష్, చిలకమారి శ్రీరాములు, ఉపేందర్, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

జవహర్‌నగర్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పనిచేస్తున్న ఉద్యోగి షాక్ తగిలి తీవ్ర గాయాలైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాప్రాల్ సాయి ఎన్‌క్లేవ్‌లోని ఓ అపార్టుమెంట్‌లో బాలాజీనగర్‌కు చెందిన ప్రఫుల్ నాయక్ విద్యుత్ మరమ్మతులు చేస్తున్నాడు. అదే సమయంలో విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలై చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.